# డాక్టర్ జయశ్రీ

రచన:
శ్రీ జి. ఎస్. కె. సాయిబాబా

నమస్కారం, డాక్టర్! అంది శ్రీదేవి.

నమస్కారం! కూర్చో అమ్మా! కుర్చీ చూపింది డాక్టర్ జయశ్రీ.

కుర్చీలో కూర్చుంది శ్రీదేవి.

చెప్పండి! ముందుకి వంగింది డాక్టర్.

డాక్టర్ నా పరిస్థితి చెప్పడానికి సిగ్గుపడుతున్నాను.

చూడండి! సిగ్గుపడితే రోగాలెలా తగ్గుతాయి. రోగులెలా నయమవుతారు. సిగ్గుపడకండి, నన్ను మీకంటే పెద్దగా, పరాయిగా డాక్టర్‌గా తలవకండి; మీ బంధువుగా, లేక స్నేహితురాలిగా భావించి, మీ బాధ నాతో చెప్పండి, నాచేతనైన సహాయం తప్పక చేస్తాను. ఏమంటారు?

క్షమించండి! మిమ్మల్ని అర్థం చేసుకో లేకపోయాను. మీ అంత ఓర్పు, సహనం మంచితనం కల డాక్టర్లువుంటారనుకోలేదు. నా మనసులో బాధ, బరువు మాతో తప్పక చెప్పాలి. శ్రద్ధగా ఆలకించండి. డాక్టర్. నాకు పెళ్ళయి ఆరుసంవత్సరాలయింది. నాభర్త కృష్ణసాయి వన్నెంతో ప్రేమించారు, ఒక విధంగా చూస్తే పూజించారనే చెప్పాలి. మా దాంపత్యానికి ఫలితంగా తొలిచూలి ఆడపిల్ల కలిగింది. తరువాత మూడు సంవత్సరాలకి మగపిల్లవాడు కలిగాడు. ఈ మధ్యకాలం కాన్పు రాకపోవటానికి కారణం భగవంతుని దయ, ఏమందులు కాని, లూప్స్ కాని చూడలేదు. యిప్పుడు మళ్ళా వచ్చాడు. ఈ బాబిగాడు పుట్టాకే నా జీవితంలో విషాదచ్ఛాయలు కనుపించాయి. సుఖానికి మేలిదుసురుపడింది. ఎప్పుడూ చలాకీగా, ఖుషీగా తిరిగే శ్రీవారిలో మార్పు కలిగింది. ముక్తసరిగా మాట్లాడటం, చలాకీ స్థానే మంకునా కూర్చోవటం, ఎప్పుడూ ఆలోచించటం పూర్తిగా మార్పు వచ్చింది. అంతేకాదు యింట్లో వుండటమే ఆయనకి కష్టంగావుంది. నా పాడగిట్టటం లేదు, దగ్గరికివస్తే నిరాకరిస్తారు. చేరబోతే దూరమవుతారు. దాంపత్య సుఖానికి దూరమయారు. ఎప్పుడూ ఏలో బాధ. నన్ను పువ్వుల్లోపెటి ఆరాధించే ఆయనిలా మారటం సహించలేకపోతున్నాను. ఆయనలో ఈ మార్పెందుకు కలిగిందో వూహించలేకపోతున్నాను. డాక్టర్! నాభర్త నాకు చేరువయేలా, మునుపటిలా మారేలా చేయండి. మీ మేలు జన్మలో మరచిపోలేను. కళ్లనుండి జాలువారే అశ్రుకణాలు తుడుచుకుంటూ వేడుకుంది శ్రీదేవి.

అరె! బాధపడకండి! తప్పక మీకు సహాయం చేస్తాను, మీ బాటలో పూలుపూయిస్తాను. మీ శ్రీవారు మీకు దక్కేలా మునుపటివ్యక్తిగా మారుస్తాను. కానీ ఒక విషయం. నే నడిగిన ప్రశ్నలకు సరిగా దాచకుండా సమాధానాలు చెప్పాలి. ఏమంటారు?

తప్పకుండా!

ఆయన ఎటువంటివాడు?

అంటే?......

గుణంలో!.........

చాలా మంచివారు!

వ్యసనాలు.........

రామ రామ! అనుకుంటే పాపం అటువంటివేమీ లేవు!

స్త్రీ అంటే?......

అంటే?......

మీకు తెలియకుండా ఎక్కడైనా.........

అబ్బే! అదేం లేదు! చెప్తే నమ్మరు డాక్టర్! ఆయన స్త్రీ అనేదమంటే చెవికోసుకుంటారు. ఆరాధిస్తారు. ఆనందిస్తారు అంతే కాని అందుకుందామని, మకరందం జుర్రుపందామని, అందుకు ఎంతకైనా తెగిద్దామని కాని లేదు, నాతో అంటుండేవారు. దేవీ! మరో స్త్రీ వద్దకు వెళ్ళాలంటే కొంతమంది ఎగిరి గంతేస్తారు. కానీ నాకది భయం. ఎందుకో తెల్సా? నీ గురించే ఆ స్త్రీతో నాకు పొత్తుకల్సిందనుకో, ఆ ను విడవలేను. యిటు నిన్ను హింసించటం, ఆ స్త్రీ అర్పించటం, పిల్లలకి అన్యాయం చేయటం జరుగుతుంది, అది నాకిష్టంలేదు. లోకంలో యిలాంటి వెన్నో జరుగుతున్నాయి. చూస్తున్నాం. నీకెలా అన్యాయం చేయగల్ను. నిన్ను విడువలేను. విడచి వుండలేను. అదీ ఆయన మనసు.

మీరు నిజంగా అదృష్టవంతులు. అటువంటి విశాల హృదయంకల భర్త దొరికారు. ఆయన భావాలకి చేయెత్తి మొక్కాలనిపిస్తుంది. యిల్లు విడచి ఎక్కువగా ఎక్కడ గడుపుతున్నారో తెల్సా?

ఆఁ! ఆఫీసు పనిలో!......

రాత్రి మీ రాయనవద్ద చేరినప్పుడు...అదోవిధంగా వుంటారు. యిదివరకు రోజూ తన కోరిక తీర్చుకునే ఆయన నన్ను చూడగానే విసుగెత్తున్నారు. దగ్గర చేరడమే తప్పులా చూస్తున్నారు.

సరే! మీ రెళ్ళండి! రెండు రోజుల్లో మీ శ్రీవారు మిమ్మల్ని ఆనందంలో ముంచుతారు. మీ శ్రీవారి ఆఫీసు ఫోన్ నెంబరు,,, (తరువాయి 23వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

30254! మీ ఫీజు...

కేసు ముగిశాక!

వస్తాను డాక్టర్!......

మంచిదమ్మా! బైటకు వెళ్లిపోయింది శ్రీదేవి. ఏదో ఆలోచిస్తూ కూర్చుంది జయశ్రీ, అప్రయత్నంగా కుటుంబ నియంత్రణ పేపరుపై దృష్టిపడింది. మెదడులో ఏవో భావాలు గోచరించాయి. పెదాలపై చిరులాస్యం కదిలింది. ఫోనెత్తి ఎవరికో ఫోను చేసింది.

గుడీవెనింగ్ డాక్టర్! ప్రవేశించాడు కృష్ణసాయి.

తలవంచి వ్రాసుకుంటున్న డాక్టర్ జయశ్రీ గుడీవెనింగ్! అంటూ తలెత్తి ఆశ్చర్యంలో మునిగిపోయింది. కృష్ణా! అంది.

జయా? అంతే ఆశ్చర్యంలో పొందాడు.

కమాన్! టేక్ యువర్ సీట్! కుర్చీ చూపింది.

అందులో కూర్చుంటూ వాట్ జయా! డాక్టరెప్పుడయావ్? ప్రాక్టీస్ ఎప్పుడు పెట్టావ్? నా ఫోన్ నెంబరు నీకెలా తెల్సింది? వరుసగా అడిగాడు.

ఈమధ్య నేహౌస్ సర్జన్ పూర్తిచేసి ప్రాక్టీసు పెట్టాను నువ్వు యిక్కడే వుంటున్నావని తెలీదు సుమా! అంటూ ఫ్లాస్కులో కాఫీ కప్పులోకి వంచియిచ్చింది. కాఫీ సిప్ చేస్తూ చిత్ర విచిత్రాలు చేస్తుంటాడు భగవంతుడు. అన్నదానికిదే నిదర్శనం మన కలయిక, ఎప్పుడో విడిపోయిన మనం ——

యిలా కల్సుకున్నాం! పూర్తిచేసింవి, జయశ్రీ నా ఫోన్ నెంబరు?

ఒక స్నేహితురాలు చెప్పిందిలే!......

కృష్ణా ఒక సమస్య ఎదురయింది, దానికి పరిష్కార మార్గం చూపిస్తావా?

ఓ యస్! క్రొత్తకేసా? చెప్పు ఏమిటో!...ఉత్సాహంగా ముందుకి వంగుతూ అడిగాడు.

ఒక స్త్రీ తల్లిదండ్రుల్ని, తోబుట్టువుల్ని బంధువుల్ని విడచి, ఎంతదూరమయినా భర్తతో ఎందుకు వస్తుంది?

వివాహబంధంవల్ల, కష్టానికి సుఖానికి, వెనుగునీడలకూ భర్తే ఆధారం కనుక, ఆమె జీవితమే ఒకరిచేతుల్లో వుంచటంవల్ల, భర్త ప్రేమాప్యాయతలు, అనురాగం' సుఖం ఆశించటంవల్ల.

గుడ్! సరిగా చెప్పావ్! దీనికి సంబంధించిందే ఒక కేసు.

ఆమె భర్త ఆమెని ఎంతో ప్రేమించేవాడు. అనురాగ లహరిలో ముంచి తేల్చేవాడు. ఆమెని వదలి మరో కరిదగ్గరకి వెళ్ళటం సుతరామూ యిష్టపడడు. అతనికి, సంతానం కలుగగానే తనవద్దకే రానివ్వటంలేదు. ఆమెను చూస్తే భయం కల్గుతుంది. దాంపత్య సుఖానికి దూరమయారు. ఎందువల్ల అతనిలో ఆ మార్పువచ్చిందో అర్థంకాదు. అది నువ్వు చెప్పగలవా? అతని...

పేరు కృష్ణసాయి. భార్య శ్రీదేవి, కేసు నాకు సంబంధించింది తీర్పు నే నేచెప్పాలికదు జయా అన్నాడు ఎటో చూస్తూ.

అవును కృష్ణా! అంటూ లేచి దగ్గరికి వచ్చింది.

శ్రీ దేవినీ దగ్గర కొచ్చిందని అర్థమవుతుంది.

నిజానికి ఆమెవరో నాకు తెలీదు. ఆమెబాధ చెప్పింది. నీ ఫోన్ నెంబరిచ్చింది. అది నీదయింది. అనుకోకుండా స్నేహితులం కల్సుకున్నాం.

నిజం చెప్పమంటావా? బాధపడ్తూ అన్నాడు.

భుజంపై చెయ్యివేసి నిమురుతూ చూడు! కృష్ణా! నీవు నా ప్రాణస్నేహితుడివి, ఆ కారణంగా బాధపడ్తూ, నీ భార్యను బాధపెడ్తున్నావని నా భావం. నీబాధ నాతో కూడా చెప్పకూడదా? నేను నీకు సలహా, వహాకారం చెయ్యకూడదా? అంది జయశ్రీ.

లేదు జయా! ఐడోన్ట్ ఫీల్! చెప్తాను. నాకు ముగ్గురు సంతానం. చాలు అక్కడికి. యింక పిల్లలు అక్కర్లేదు. పిల్లలు పుట్టకుండా దాపులు, మందులు వాడటం, ఆపరేషను చేయించుకోటం నా కిష్టముండదు. ఆటువంటి అంగీకరించను. ఒక విధంగా చెప్పాలంటే ఆటునంటివి ఆచరించేవార్ని నిరోధిస్తాను.

---

గుర్రాలను, ఆవులను త్రాచులు ఎల్లప్పుడూ కాట్లు వేస్తుంటాయని మనం భావిస్తుండడం తప్పని, ఆ ఉజ్బెక్ వృద్ధులు మాతో అన్నారు. ఆ జంతువులు వస్తుంటే అవి వాటిని వెనుతరిమి వెళ్లిపోతాయి. కాని కళ్లారా ఈ విషయాన్ని చూచే టంతవరకూ నేను ఆ మాటలు నమ్మలేదు.

పాములు, మనుషుల మీదికిగాని, జంతువుల మీదికిగాని పెట్టమొదట చటుక్కున దూకవు. కాని వాటిని మనం పట్టుకొనటానికి ప్రయత్నిస్తుంటే, అవి కళ్ళు కప్పగించి ఉపేక్షాభావంతో చూస్తూ ఊరుకుంటాయని అనుకోకూడదు. ఒక పాము బెదిరి, గగ్గోలుగా ఉన్నప్పుడు దాని ముందరికి పోవడం, వెన్నంటడం మంచిది కాదు. దానిని చూడనట్టు మనం ఊరుకుంటే, దాని జోలికి పోకపోతే అది తన దారిన తాను వెళ్ళిపోతుంది. అది మనకు ఏ హానీ చేయదు.

కారణం?......

వాటివల్ల వుపయోగం తక్కువ, బాధ ఎక్కువ.

ఎందుకలా భావిస్తున్నావ్? కారణం వుందే వుంది. ఒక యువతికి లూప్ వాడబడింది. ఋతు స్రావం జరగక, ఆరోగ్యం చెడి, మళ్ళా దాన్ని వదుల్చుకుందామంటే ప్రాణాప్రాయం కలిగింది. ఒక యువకునికి గర్భ నిరోధ మాత్రలు వాడినా సరే భార్యకు నెలతప్పింది. మరొకతను ఆపరేషను చేయించుకుంటే, నడుంపట్టు సడలింది. ఒక విధంగా చెప్పాలంటే వీటివల్ల లేని జబ్బులొస్తున్నాయి.

తర్వాత!...... ..

అందుకని భార్యని ముట్టుకుంటే, దరిచేరితే పిల్లలు పుడ్తున్నారు. అందుకని దూరంగా వుంచుతున్నాను.

ఫకాలున నవ్వింది జయశ్రీ,

ఏం? ఎందుకలా నవ్వుతున్నావ్?

నీ మాటలకి! భార్యని చేరితే పిల్లలు పుట్టమా? కంటలో నలకపడితే కన్నే పెరుక్కుంటామా? జాగ్రత్తగా నలక తీసి వేయాలి కాని, సంతానాన్ని నిరోధించ



శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ & కో వారి
"సి. ఐ. డి. రాజు" చిత్రంలో కిసిమిస్.

లేక సుఖానికే దూరమవుతున్న వెర్రితనానికి. చూడు కృష్ణా! మనం చదువుకున్నాం. విజ్ఞానం సంపాదించాం. మంచీ-చెడ్డా మనకు తెల్సు, కుటుంబ నియంత్రణ యిష్టం లేని వారి ప్రచారంపైన నువ్వు చెప్పిందంతా, చాదస్తంగా అవి వంటబట్టించుకో కూడదు. నే చెప్పింది విను. వెర్రి వెర్రి ఆలోచనల్తో బుర్ర, శరీరాల పాడు చేసుకోకు, శ్రీ దేవిని తీసుకురా ఆపరేషను చేస్తాను, ఏం ఫర్వాలేదు నామీద నమ్మకం వుందా?

నిన్ను నమ్మకపోతే నన్ను, నేనే నమ్మలేను!

థాంక్స్! నే చేసిన ఆపరేషను ఫలితానికి సంవత్సరం పోయాక దీసుకురా! ఏమాత్రంఫలితం చూపకపోయినా నా ప్రాక్టీసు క్లోజ్ చేస్తాను. ఏమంటావ్?

అంత మాటెందుకు?

మీ నమ్మకానికి! నేటి కాలంలో డాక్టర్లని నమ్మక తమ రోగాలు తగ్గుతాయనే నమ్మకం లేక బాధపడ్తున్న వ్యక్తులకు నమ్మకం కలిగించటం, వారి అపోహ పోగొట్టటం మా విధి.

తప్పక తీసుకొస్తాను జయా! నాహృదయంలో మంచు తెరలు విడిపోయాయి, వస్తాను! అంటూ లేచి బైటకు నడిచాడు కృష్ణసాయి.

గాఢంగా నిట్టూర్చింది జయశ్రీ,

మంచి ముహూర్తాన శ్రీ దేవికి ఆపరేషను చేసింది. ఆపరేషను సక్సెసయింది. సంవత్సరం గడిచింది. ఎటువంటి దుష్ఫలితాన్ని కలిగించలేదు. దంపతులు డాక్టర్ జయశ్రీకి కృతజ్ఞత చెప్తున్నారు.

(18వ పేజీ తరువాయి)

శారద ఆశ్చర్యంగా అడిగిన ప్రశ్నకు జడ్జిగారంటూ నర్సు సాఫీగా సమాధాన మిచ్చింది.

'జడ్జిగారా? అలా జరిగుండదే......' అలా జరిగుండదనేందుకు ఆధారమైన సమాచారం ఆమె బుర్రలో గిర్రున తిరిగింది.

'నిన్న రాత్రి మిమ్మల్ని హాస్పిటల్‌కు తీసుకొచ్చినపుడు మీరు బ్రతకరనే అనుకున్నాం, కాని జడ్జిగారు రక్తదానం చేసి మీ ప్రాణాలు కాపాడారు' జరిగిన ఘటనను వివరించింది నర్సు.

'నిజమా...' శారద కళ్ళు ఆశ్చర్యంగా చూశాయి.

'మిమ్మల్ని బ్రతికించడం కోసం ఆఖరి రక్తపుబొట్టు యివ్వడానికికూడా వారు సిద్ధపడ్డారమ్మా..' జడ్జి విశ్వనాథ్ మహోదాత్తతను ఉగ్గడించింది నర్సు.

'వారు నన్నెందుకు బ్రతికించారు?' శారద ప్రశ్నకు సరైన సమాధానం శారదకే తెలుసు-నర్సుకేం

తెలుసు. అందుకే_నర్సు అన్నది...'అందుకే అందరూ అయిన్ని దేవుడంటారు' అని.

శారద ఏదో నిగూఢాలోచనలో నిమగ్నమయింది. ఆమెను అర్థం చేసుకోలేని నర్సు అచ్చటినించి కదిలింది.

ఆసక్తికరమైన యీ వినూత్న సన్నివేశం మోడరన్ థియేటర్స్ వారి 110 వ చిత్రం 'నేనూ మనిషినే'లోనిది. శారదగా కాంచన, జడ్జి విశ్వనాథ్ గా గుమ్మడి ప్రతిభావంతంగా నటిస్తున్నారు.

న్యాయమైన తీర్పును యివ్వగలిగేది మానవుని అంతరాత్మ మాత్రమే నన్న సత్యాన్ని ఋజువుచేసే ఈ అపూర్వ కథా చిత్రంలో జడ్జి విశ్వనాథ్ గా గుమ్మడి నటన ఆయన నట జీవితంలోనే హైలైట్ గా భావింపబడుతోంది.

తుది మెరుగులు దిద్దుకుని త్వరలో విడుదల కానున్న ఈ చిత్రంలో_గుమ్మడి, కాంచన, కృష్ణ, సత్యనారాయణ, జయకృష్ణ, శకుంతల, కె. పి. చలం, సురేఖ, పొట్టి ప్రసాద్, జి. వి. రామచంద్రరావు, ఆర్జా జనార్ధనరావు, గోకిన రామారావు, బేబి శ్రీదేవి, బేబి కుముద, ప్రధాన తారాగణం.

జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వం వహిస్తూన్న యీ చిత్రానికి రాజశ్రీ మాటలు: సి. నారాయణ రెడ్డి, కొసరాజు పాటలు వచించారు. సంగీతం: వేదా; ఛాయ: సి. ఎ. ఎస్. మణి; కళ: వేలు; నృత్యాలు: జయరాం; కూర్పు: ఎల్. బాలు; ఎన్. పరమశివం నిర్వహిస్తున్నారు. విడుదల: నవయుగ.

* * *

## 'చిట్టి తల్లి'

పాప నిద్రపోతేగాని జ్వరం తగ్గదన్నాడు వైద్యుడు పాప కళ్లు మూతపడ్డంలేదు, అంతా శూన్యంలోకి చూస్తుంది రాణి.

'కాస్త నిద్రపోకూడదమ్మ' అంది కమల.

'నిద్ర రావడంలేదు' అంది పాప.

'పోని పాట పాడనా' అంది మంచంమీద కూర్చొని కమల.

ఆ పాట పాడుతావా'?

'ఏ పాట?'

'ఆ వాళ పాడేవే' అంటూ జ్ఞాపకం చేసింది రాణి.

'అలాగేనమ్మ' అంటూ కమల చిన్నారి రాణిని పడుకోపెట్టి చిచ్చు కొడుతూ పాట ప్రారంభించింది

చిన్నారి చిట్టి తల్లి
చిరునవ్వుల జాబిల్లి
పాలబుగ్గల సాలవెల్లినా తల్లి
చిన్నారి చిట్టి తల్లి
చిరునవ్వుల జాబిల్లి

అంటూ వాత్సల్యాను రాగాలతో మేళవించి పాడింది. ఇంతలో_

రంగారావు వస్తాడు. కమలని బలాత్కారం చెయ్యబోగా శంకరయ్య అడ్డుకుంటాడు రంగారావు శంకరయ్యను పక్కకు తోసాడు. శంకరయ్యకు దెబ్బ తగులుతుంది. స్పృహతప్పి పడిపోతాడు. రంగారావును తప్పించుకొని కమల పెరటి వారిగుండా పారిపోతుంది. రంగారావు రాణిని తీసుకొని కమలను వెంబడించాడు.

పై రసవత్తర సన్నివేశాన్ని 'చిట్టితల్లి'లో చిత్రీకరించిరి. ఇందులో భారతి, పెరుమాళ్లు, త్యాగరాజు, బేబిరాణి పాల్గొన్నారు. పై సన్నివేశాన్ని అరుణాచలం



శ్రీ బి. విఠలాచార్య సమర్పించు
శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ & కో వారి "సి. ఐ. డి.రాజు"
చిత్రంలో విజయలలిత రావు గోపాలరావు.